
చీరాల గడియార స్తంభం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ చేస్తున్న పార్టీ నాయకులు


చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న కరణం వెంకటేష్


అద్దంకి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పానెం చిన హనిమిరెడ్డి


అద్దంకి: మాట్లాడుతున్న మేరుగు నాగార్జున

● ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

మహానేతా.. నిను మరువమయ్యా!

చీరాల అర్బన్: తెలుగు ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్థానం ఇంకా పదిలంగా ఉందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. వైఎస్సార్ 76వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అనేక మంది ముఖ్యమంత్రులు పరిపాలించారని, వైఎస్సార్ ఒక్కరే తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి, నాడు-నేడు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాలను తెచ్చి పేద విద్యార్థులకు మేనమామగా నిలిచారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తాము అండగా ఉంటామన్నారు. అనంతరం మహిళలచే కేక్ కట్ చేయించారు. అలానే చీరాల ఏరియా వైద్యశాలలో రోగులకు కరణం వెంకటేష్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, బీసీ జిల్లా అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ళ వాసు, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు బత్తుల అనిల్, చీరాల మండల అధ్యక్షుడు బక్కా అద్దంకి రెడ్డి, వేటపాలెం మండలం అధ్యక్షుడు సాధు రాఘవ, పట్టణ అధ్యక్షుడు యాతం మేరిబాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ షేక్ కబీర్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోడూరి ప్రసాద్‌రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, డాక్టర్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ ఐ.బాబూరావు, దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, వైఎస్సార్‌సెల్ లీగల్ చీరాల అధ్యక్షులు రాజు శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బిట్రా శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పాలపర్తి నాగేశ్వరరావు, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి, శిఖా సురేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, వేటపాలెం పార్టీ మాజీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, కౌన్సిలర్ కంపా అరుణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనవని బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక 20వ వార్డులోని విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ కార్యాయలంలో మేరుగు నాగార్జున.. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ అనేపదం జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల కన్వీనర్లు, సర్పంచ్, కౌన్సిలర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పూనూరు: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త మధుసూధన్‌రెడ్డి

చినగంజాం: రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి దేవుడయ్యారని.. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి అన్నారు. చినగంజాం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చినగంజాం మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు, కొత్తపాలెం మార్కెట్ సెంటర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్‌ను కట్ చేశారు. పార్టీ పర్చూరు నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఇన్‌చార్జ్ మధుసూదనరెడ్డి పూలమాలలు వేశారు. అనంతరం చినగంజాం చుండి బజార్‌లోని వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అలాగే మున్నంవారిపాలెం, రాజుబంగారుపాలెం, పెదగంజాం, చింతగుంపల, సంతరావూరు, మోటుపల్లి కడవకుదురు పంచాయతీల్లో నిర్వహించారు.


వేటపాలెంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ తిరుమలాదేవి

పర్చూరులో..

పార్టీ మండల కన్వీనర్ కఠారి అప్పారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా నియోజక వర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్చూరు బొమ్మల సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్, అంబేడ్కర్, వంగవీటి మోహనరంగా విగ్రహాలకు నివాళులర్పించారు. నాగులపాలెం, చెరుకూరు, నూతలపాడు గ్రామాల్లో నిర్వహించారు. కోట శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, ముప్పాళ్ళ రాఘవయ్య, యద్దనపూడి హరిప్రసాద్, పార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ కాలేషా వలి, చిన్ని పూర్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

మండల పార్టీ కన్వీనర్ చిన్ని పూర్ణారావు అధ్యక్షతన ఇన్‌చార్జ్ గాదె మదుసూదనరెడ్డి స్థానిక స్తూపం సెంటర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్లికురవ: వల్లాపల్లి గ్రామ కూడలిలోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి అన్నసంతర్పణ చేపట్టారు. మంచాల శ్రీనివాసరెడ్డి, ఎస్సీ, ముస్లిం కాలనీసుల గ్రామెద్దలు పాల్గొన్నారు. కొప్పెరపాలెం,ఉప్పుమాగులూరు, మల్లాయపాలెం, కొణిదెన, కొమ్మినేని వారిపాలెం, కొప్పెరపాడు, గుడిపాడు, రామాంజనేయపురం, చెన్నుపల్లి, నక్కబొక్కలపాడు, అంబడిపూడి గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.


మార్టూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

యద్దనపూడి: ఆరోగ్యశ్రీ , ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ , పేదలందరికీ ఇళ్లు.. ఇలా అనేక పథకాలు అమలుచేసిన దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధన్‌రెడ్డి అన్నారు. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని పూనూరు గ్రామంలోని సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీకి చెందిన దుగ్గినేని కిరణ్‌కుమార్‌ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కన్వీనర్ రావూరి వేణుబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ముప్పల రాంబాబు, సర్పంచ్ మేకా సుధాకర్, దేవగిరి సుబ్బారెడ్డి, యన్నం శ్రీను, బొబ్బేపల్లి శ్రీకాంత్, బత్తుల అంజనేయ ప్రసాద్, తిరుమలశెట్టి రామకృష్ణ, గోదాశి రాజా, దన్నవరపు శ్రీను, తెలగతోటి పాలు, మేకా సుగుణరావు, బేతపూడి అంజియ్య పాల్గొన్నారు. మండల కేంద్రమైన యద్దనపూడిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలెపోగు రాంబాబు, ఎంపీపీ పులగం రజనీ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిమటవారిపాలెంలో సర్పంచ్ గనిపిశెట్టి వెంకాయమ్మ, గనిపిశెట్టి వెంకట్రావు, ముప్పల రాంబాబు స్వీట్లు పంచిపెట్టారు.


మార్టూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మధు సూదన రెడ్డి

కారంచేడు: గాదె మధుసూధనరెడ్డి కారంచేడు కాలువ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో స్వర్ణ గ్రామం నుంచి సుమారు 100 మంది బైక్ ర్యాలీగా కారంచేడు వచ్చి నివాళులర్పించారు. జువ్వా కోమలి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున్న హాజరై రాజన్న విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ వాసుబాబు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, యార్లగడ్డ శ్రీకాంత్, జువ్వా కోమలి, దండా చౌదరిబాబు, నూర్‌అహ్మద్, గోగినేని సతీష్‌బాబు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మొగిలి నాగేశ్వరావు,స్టేట్ సోషల్‌మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీ బట్టు అనీల్‌కుమార్, అడపా అనురాధ, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ళ చింపిరమ్మ, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కారుమూడి సుబ్బారెడ్డి, యార్లగడ్డ పాపారావు, కట్టా బాబు, వెంపరాల సుబ్బారాయుడు, కట్టా రాజారత్నం, నున్న వెంకటరామాంజనేయులు, కొర్రపాటి అనీల్ పాల్గొన్నారు.

మేదరమెట్ల: స్థానిక అంబేడ్కర్ నగర్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేదరమెట్ల, బొడ్డువానిపాలెం, పి.గుడిపాడు, రావినూతల గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


కొరిశపాడు అంబేడ్కర్ నగర్‌లో..

వేటపాలెం: దేశాయిపేటలోని గల అనాథ వృద్ధ శరణాలయలో శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాళలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కంట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. జెడ్పీటీసీ సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి మాట్లాడుతూ ప్రతి ఏడాది వైఎస్సార్ జయంతి సందర్భంగా అన్నదానం చేస్తున్నామని తెలిపారు. చీరాల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని, బండ్ల బాబు, నున్నా శివప్రసాదరావు, ఆళ్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సునీత, పేరిశెట్ల పద్మజ, సజ్జా జోగేశ్వరరావు, సత్రం మల్లేశ్వ రరావు, గుత్తి విశ్వేశ్వరరావు బులసల రాజ్యలక్ష్మి, గుత్తి సుబ్బనాగులు, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

మార్టూరు: నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి మంగళవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. మండల కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి. పట్టణ పార్టీ అధ్యక్షుడు అడక గంగయ్య యాదవ్,ఉప్పలపాటి అనిల్ చౌదరి, గర్నెపూడి రవిచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్యా సునీతాబాయి, తదితరులు భారీగా పాల్గొన్నారు. మార్టూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా సునీతా బాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఉపఠాన్ కాలేషా వలి,ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ ఆట్లూరి సుకుందరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలువెంట రాగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జె.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు బస్టాండ్ సెంటర్లో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిలుకూరి సాంబశివరావు, నాగబోయిన తిరపతయ్య, ఆంజనేయులు, ఎం శ్రీను కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


కారంచేడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మధుసూదనరెడ్డి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు


పంగులూరులో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు


అద్దంకి : వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న గ్రామ నాయకులు


చినగంజాంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న గాదె తదితరులు


పర్చూరులో వైఎస్సార్ జయంతి కేకను కట్ చేస్తున్న గాదె, స్థానిక నాయకులు


ఇంకొల్లులో నివాళులర్పిస్తున్న గాదె, నాయకులు


వల్లాపల్లిలో వైఎస్సార్‌విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నేతలు

సంక్షిప్తంగా

అభివృద్ధి సమాచారం సేకరించండి


మాట్లాడుతున్న ఎంపీడీవో శింగయ్య

అద్దంకి: గ్రామ పంచాయతీలో నిర్వహించిన వివిధ అభివృద్ధికి సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని ఎంపీడీఓ శింగయ్య అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ తయారీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అభివృద్ధి సమాచారం ఆధారంగా పంచాయతీలకు జాతీయ స్థాయిలో వివిధ పారా మీటర్లలో ప్రోత్సాహకాలు లభిస్తాయని వెల్లడించారు. కొన్ని నెలల తరువాత 2023024 డేటా సేకరించనున్నట్లు చెప్పారు. ఈ సమాచారాన్ని గ్రామ స్థాయి ఉద్యోగుల ద్వారా సేకరించి పంచాయతీ సెక్రటరీలు ఆన్‌లైన్ చేయాలని చెప్పారు.

మహిళలకు ఎన్నో పథకాలు


మాట్లాడుతున్న పీడీ శ్రీనివాస్

వేటపాలెం: మహిళా సంఘాల్లో మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వీఓఏల, గ్రామ సంఘం అధ్యక్షులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. స్త్రీనిధి రుణాలు ఎస్సీ, ఎస్టీ, లకు ఉన్నతి రుణాలపై చర్చించారు. గ్రామ సంఘాల పనితీరుగురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రతి ఇంటికీ రాయితీపై సోలార్ యూనిట్ అందిస్తామని తెలిపారు. 3 కేవీ యూనిట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రూ.78 వేలు రాయితీ వస్తుందని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు జీవనోపాధి మెరుగు పర్చుకోవాని సూచించారు. ఎంపీడీఓ రాజేష్, డీపీఎం రవికుమార్, ఏపీఎం అంజిబాబు, స్త్రీనిధి మేనేజర్ కామేశ్వరి, ఏపీఎం ఫణిబాబు, సీసీలు చిన్నారావు, అనురాధ, వీఓఏలు పాల్గొన్నారు.

ఎంవీఐ కార్యాలయం ఏర్పాటు చేయండి

అద్దంకి: పట్టణంలో తాత్కాలికంగా కొనసాగుతున్న ఎంవీఐ కార్యాలయానికి బదులు పర్మినెంట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ మంత్రికి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులుతోపాటు, పలువురు పట్టణ వాసులు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. రవాణా రంగానికి సంబంధించి లైసెన్స్ తదితర పనులకు చీరాల వెళ్లాల్సి వస్తోందని, ఆరవై నుంచి తొంభై కిలోమీటర్లు వాహనదారులు ప్రాయాణించి అవస్థలు పడాల్సి వస్తోందని మంత్రికి వివరించారు.

క్రమశిక్షణతో ఉన్నత భవిత


మాట్లాడుతున్న ఎస్సై వినోద్‌బాబు

జె.పంగులూరు: చిన్ననాటి నుంచి విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకోవాలని, మంచి చెడులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వినోద్‌బాబు అన్నారు. పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఎస్సై వినోద్‌బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. చెడు అలవాట్ల దూరంగా ఉండాలి, పాఠశాలను గుడిలా భావించి ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు.

పండ్ల తోటల పెంపకం ఉత్తమం

అద్దంకి: పండ్ల తోటల పెంపకంతో రైతులు లాభాలు ఆర్జించవచ్చని ఎంపీడీఓ శింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాయపాలెంలో రైతు వజ్జా అంజనేయులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా వేసిన పండ్ల తోటల పెంపకాన్ని ప్రారంభించారు. మండలంలో 68 ఎకరాల వరకు పండ్ల తోటలు నాటుకోవడానికి అనుమతి వచ్చిందని చెప్పారు. ఏపీవో ఐఎస్ఎస్ కోటేశ్వరి, రైతులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


తోటను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

పంచాయతీల అభివృద్ధి కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

జె.పంగులూరు: ప్రణాళిక బద్ధంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ కె. స్వరూపారాణి, తహసీల్దార్ సింగారావు అన్నారు. మండల పరిధిలోని పంగులూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఒక రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. అధికారులు మాట్లాడుతూ పంచాయతీ నిధులు సక్రమంగా వినియోగించుకొని గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త నుంచి సంపద కేంద్రాల సంపద పెరగాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏయస్‌ఎంలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత


కారంచేడులో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణనిస్తున్న డీఎల్‌డీఓ పద్మావతి

కారంచేడు: గ్రామాల్లోని ప్రజలకు మేలైన పాలనను అందించేలా అవసరమైన అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చీరాల డీఎల్‌డీఓ పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని కారంచేడు, స్వర్ణ గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలకు అందించే సేవలపై ఆరా తీశారు. తడి, పొడి చెత్తల సేకరణపై పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాలను అందుబాటులోకి తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సంచిత 2.0పై ఒక్క రోజు శిక్షణ తరగతిని పర్యవేక్షించారు. మెడికల్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, హౌసింగ్, అంగన్‌వాడీ, ఏఎస్ఓ, ఎంఈఓ, ఏపీఎం శాఖల సిబ్బందికి శిక్షణలో తీసుకోవాల్సిన, యాప్‌లను ఎలా క్వాలిటీగా అప్‌లోడ్ చేయాలో వివరించారు. ఎంపీడీఓ కె. నేతాజీ, ఈఓపీఆర్డీ ఎల్‌కే కృష్ణ, ఎంఎటీ వెంకటేశ్వర్లు, పీఆర్ జేఈ, హౌసింగ్ ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు

యద్దనపూడి: ఎన్నికల నియమ నిబంధనలపై బీఎల్‌ఓలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తహసీల్దారు కాకి రవికుమార్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్‌నెంబర్ -51 నుంచి 100 వరకు ఉన్న బూత్ లెవల్ అఫీసర్లకు ఒక్కరోజు శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ కొత్త ఓట్ల నమోదులో.. తొలగింపులో కచ్చితమైన ఆధారాలుంటేనే మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. ఎలక్షన్ డీటీ మాధవిలత, డీటీ విష్ణు ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి హేయం

● బాధ్యులైన టీడీపీ గూండాలను అరెస్ట్ చేయాలి
● కారంచేడు మండల వైఎస్సార్ సీపీ నాయకుల డిమాండ్

కారంచేడు: మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టీడీపీ గూండాలు చేసిన దాడి అత్యంత నీచమైన, హేయమైన చర్య అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ధ్వజమెత్తారు. మంగళవారం కారంచేడు కాలువ సెంటర్‌లోని సినిమా హాలు వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రసన్నకుమార్‌రెడ్డి రాజకీయంగా చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక, విమర్శలను తట్టుకోలేక ఈ దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంట్లో ప్రవేశించి విలువైన వస్తువులను, ఇంటి సామగ్రి, కార్లను సైతం దాడిలో ధ్వంసం చేశారని ఆరోపించారు. టీడీపీ గూండాలకు ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ కూడా వంత పాడేలా వ్యవహరించడం దారుణమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండా చౌదరిబాబు, బాపట్ల జిల్లా యువజన విభాగం కార్యదర్శి యార్లగడ్డ శ్రీకాంత్, పర్చూరు నియోజకవర్గ మహిళావిభాగం అధ్యక్షురాలు జువ్వా కోమలి, పార్టీ మండల ఉపాధ్యక్షులు గోగినేని సతీష్, ముల్లా నూర్‌అహ్మద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, యార్లగడ్డ పాపారావు, సర్పంచ్ ఈదర సౌందర్య, గర్నెపూడి ప్రసాద్, బట్టు అనిల్, నాయకులు పాల్గొన్నారు.


కారంచేడు సమావేశంలో ఎంపీపీ, నాయకులు

మాదకద్రవ్యాలు ప్రమాదకరం


వేటపాలెం: ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్దన్

వేటపాలెం: యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రూరల్ సీఐ శేషగిరిరావు పేర్కొన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఆటో డ్రైవర్స్‌కు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై పి. జనార్దన్, సిబ్బంది, ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

కారంచేడు: ఎస్పీ తుషార్‌డూడీ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలకు 100 మీటర్ల దూరంలో ఉండే పాన్ షాపులు, చిన్నచిన్న దుకాణాల్లో సిగరెట్లు, డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అమ్మకాలు చేయడం నిషేధమని, అలా అమ్మకాలు జరిగితే వారిపై కఠినమైన చర్యలు తప్పవని ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా హెచ్చరించారు. మంగళవారం కారంచేడు కాలువ సెంటర్‌లోని ఉన్నత పాఠశాల, మోడల్ పాఠశాలల సమీపంలోని దుకాణాలను, పాన్ షాపులను ఆయన తనిఖీ చేశారు. ఏఎస్ఐ శేషసాయి, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.